India Media Monitor

# Andhra Prabha

## TiE summit in December

**Date: 10/10/2013 | Edition: Hyderabad | Page: 6 | Source: Bureau | Clip size (cm): W: 9 H: 9**

**Clip: 1 of 1**

# ఆలోచనలను అమల్లోకి తెచ్చే టై సదస్సు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రతినిధి:** ది ఇండస్ ఎంటర్ ప్రెన్యుయర్స్ (టై) తన ఏడవ ఎడిషన్ సదస్సు టెస్ 2013ను డిసెంబర్ 18నుంచి మూడు రోజుల పాటు మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించనున్నారు. వెంచర్ క్యాపిటల్ సంస్థలు, ఏంజెల్ ఇన్వెస్టర్లు, స్టార్టప్ సంస్థలు, ఎంట ర్‌ప్రెన్యుయర్లు, స్ఫూర్తిప్రదాతలు ఈ సదస్సులో పాల్గొన నున్నారు. వారందరినీ పరస్పరం అనుసంధానించేలా ఈ సదస్సు జరుగనుంది. ఎస్, యూ కెన్! డ్రీమ్-థింక్-అచీవ్ అనేదాన్ని ఈసదస్సు థీమ్‌గా ఎంచుకున్నట్లు సదస్సు చైర్‌పర్సన్, పీపుల్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్మ్ ఎండీ శ్రీని రాజు తెలిపారు. బుధవారం నాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో ఈ సదస్సు వివరాలను వెల్లడించారు. టై (హైదరాబాద్) ప్రెసిడెంట్ మురళి బుక్కపట్నం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలోచనలను అమల్లోకి తెచ్చుకునేందుకు ఎంటర్ ప్రెన్యుయర్లకు, స్టార్టప్ సంస్థల నిర్వాహకులకు ఈ సదస్సు తోడ్పడుతుందని అన్నారు. టెస్ కన్వీనర్, ఫోకస్ వెంచర్స్ ఎండీ అనంత్ రావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టై 2006లో ప్రారంభమైంది. గతంలో ఈ తరహా సదస్సులను ఢిల్లీ, ముంబై, బెంగళూరులలో నిర్వహించారు.